# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 284 పేజీలు - 6 బుధవారం 04 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




● వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించండి ● కేంద్రాన్ని మరోమారు కోరిన సిఎం రేవంత్ ● మహబూబాబాద్ వరద ప్రాంతాల్లో పర్యటన ● వరదనష్టంపై అధికారులతో సమీక్ష జిల్లాల్లోనూ ఆక్రమణల తొలగింపునకు హైడ్రా

# తక్షణ సాయంగా 2వేల కోట్లు ఇవ్వండి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్3:** కేంద్రం వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి 2వేల కోట్లను తక్షణ సాయంగా అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కోరారు. వరదనష్టం భారీగా ఉందని, 5300 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారని అన్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశానని, జాతీయ విపత్తుగా గుర్తించాలని కోరానని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. జిల్లాలో పర్యటించిన ఆయన.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో కలిసి వరదలపై సమీక్ష నిర్వహించారు.మంగళవారం నాడు మహబూబాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... అనంతరం మహబూబాబాద్ జిల్లాలో వాటిల్లిన నష్టాలపై కలెక్టరేట్ లో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో నలుగురు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. దాదాపు 30వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని వెల్లడించారు. సహాయచర్యల్లో నిరంతరం పనిచేసిన రెవెన్యూ, పోలీసు సిబ్బందిని అభినందించారు.అధికారుల చర్యలతో ప్రాణనష్టం తగ్గించగలిగాం. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించాం. పంట నష్టం అంచనా వేసి పరిహారం అందజేస్తాం. నష్టపోయిన మూడు తండాలవాసులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. నష్టంపై కేంద్రానికి నివేదించడానికి నివేదిక తయారు చేయాలి.

వివరాలు 2లో

# ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను దుకోవాలి

రాష్ట్రానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచన



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్3:** రాష్ట్రప్రభుత్వం వద్ద ఉన్న ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. యుటిలైజేషన్ నిధులపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు ఎలాంటి రిపోర్ట్ విడుదల చేయలేదని చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్ కింద రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూ. 1300 కోట్లకు పైగా నిధులు ఉన్నాయని తెలిపారు. మరో రూ. 200 కోట్లు యూసీ నిధులున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి నివేదిక సమర్పిస్తే కేంద్రం దానికి తగిన నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు. వరదల్లో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 3లక్షలు వస్తాయని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రూ. 5లక్షల్లో కేంద్రం ఇచ్చే రూ. 3లక్షలు కలుపుకొని ఇస్తారా?

వివరాలు 2లో



# తెలంగాణలో భారీ వర్షాలు..

- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్3:** తెలంగాణలోని పలు జిల్లాల్లో మంగళవారం, బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.మంగళవారం కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ సంచాలకులు ప్రకటించారు. బుధవారం కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు వివరాలు 2లో



## 587 రోడ్లకు భారీ నష్టం

● ప్రాథమిక అంచనా ప్రకారం నష్టం రూ. 1200కోట్లు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 3:** రాష్ట్రంలో వర్షాల వల్ల 32 జిల్లాల్లో 587 రహదారులకు భారీగా నష్టం జరిగింది.ఒక వంతెన సహా 82రోడ్లు వరదలకు కొట్టుకుపోయాయి. 111 బ్రిడ్జీలు, కల్వర్టులకు తీవ్ర నష్టం జరిగింది.మరమ్మతులకు రూ. 256 కోట్లు, శాశ్వత మరమ్మతులకోసం 1, 200 కోట్లు అవసరమవుతాయని రోడ్లు, భవనాల శాఖ అంచనా వేసింది. ఖమ్మంలో అత్యధికంగా 148 రోడ్లకు నష్టం జరగ్గా, 145 ప్రాం తాల్లో రోడ్లు ముంపునకు గురయ్యాయి. 26 చోట్ల కల్వర్టులు కొట్టుకుపోయాయి. కొత్తగూడెంలో 26 కల్వర్టులు, బ్రిడ్జీలు దెబ్బ తిన్నాయి. మహబూబాబాద్ జిల్లా కొరివిలో ఆకేరు పై నిర్మించిన బ్రిడ్జీ పూర్తిగా కొట్టుకుపోయింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,500 కిలోమీటర్ల మేర రోడ్లకు నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా.

# ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల్లో భారీ నష్టం

● ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం ● పాలనపై పట్టులేక విపక్షాలపై సిఎం విమర్శలు

● మృతుల కుటుంబాలకు 25లక్షల పరిహారం ఇవ్వాలి ● ఖమ్మంలో పర్యటించిన ఎమ్మెల్యే హరీష్ రావు



**తొలి అక్షరం/ఖమ్మం,సెప్టెంబర్3:** ఖమ్మం నగరంలో పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు.. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల కారణంగా భారీ నష్టం సంభవించిందన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం, వైఫల్యం కారణంగానే భారీ నష్టం వాటిల్లిందని విమర్శించారు. వరద బాధితులకు సహాయం చేసేందుకే తాము ఇక్కడికి వచ్చామన్నారు.

వివరాలు 2లో

# మానవత్వం చాటుకున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు....

- వరద బాధితుల సహాయార్థం భారీగా రూ.130 కోట్ల విరాళం
- సహాయనిధిలో జమచేసిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేత




# 'గాంధీ'లో త్వరలోనే ఐవీఎఫ్ కేంద్రం

● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనరసింహా

● రోగుల సమస్యలు తెలుసుకుంటున్న దామోదర రాజనర్సింహ, క్రిస్టినా



**తొలి అక్షరం/గాంధీ ఆసుపత్రి,సెప్టెంబర్3:** 'సీజనల్ వ్యాధులు, గ్రామీణ ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన, ఆలోచనే కాదు..బాధ్యత కూడా ఉంది' అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. మంగళవారం గాంధీ, కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రిని మంత్రి తనిఖీ చేశారు. వార్డుల్లోకి వెళ్లి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..వారం రోజుల్లో 'గాంధీ'లో ఐవీఎఫ్ కేంద్రం ప్రారంభించనున్నట్లు చెప్పారు. అన్ని దవాఖానాల్లో ఎమర్జెన్సీ విభాగాలను బలోపేతం చేస్తామన్నారు. రాబోయే కాలంలో 435 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. తాను కూడా పాత గాంధీ ఆసుపత్రిలోనే పుట్టానని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆయన వెంట వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. ఛొంగ్తు, డీఎంఈ వాణి, కమిషనర్ డాక్టర్ జె.అజయకుమార్, హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి, కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, గాంధీ సూపరింటెండెంట్ రాజకుమారి, ఆర్ఎంఓ (సీఎస్) డాక్టర్ సాధన, డాక్టర్ వెంకటేష్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సూర్యశ్రీ, ఆయుష్ ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రాందాస్ ఉన్నారు.

# భారీ విరాళం ప్రకటించిన ఎన్టీఆర్, విశ్వక్‌సేన్



# మానవత్వం చాటుకున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు....

- వరద బాధితుల సహాయార్థం భారీగా రూ.130 కోట్ల విరాళం
- సహాయనిధిలో జమచేసిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేత

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్3:** భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం రూ.130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఈరోజు మహబూబాబాద్



లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి ఈ మేరకు సతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులందరినీ అభిన ఒదించారు. "వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యో గులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక. మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. త్వరలోనే మీ ఉద్యోగ జేఏసీలతో సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతాను" అని సీఎం తెలిపారు. తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి రూ.130 కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఉద్యోగులు అందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న పదో తరగతి విద్యార్థిని...



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్3:** మహబూబాబాద్ జిల్లాకి చెందిన పదో తరగతి విద్యార్థిని ముత్యాల సాయి సింధు వరద సహాయక కార్యక్రమాల కోసం తన ఔదార్యాన్ని చాటుకున్నారు. వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలవడానికి తన కిట్టీ బ్యాంకులో పొదుపు చేసుకున్న3 వేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించారు. మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ సహాయాన్ని అందజేయగా ముఖ్యమంత్రి ఆ అమ్మాయిని అభినందించారు.

## ఇది నిర్లక్ష్యం కాదు.. ప్రకృతి విపత్తు మంత్రి

**తొలి అక్షరం/రంగారెడ్డి,సెప్టెంబర్3:**



రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదలు వచ్చాయని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం కాదని.. ఇది ప్రకృతి విపత్తని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం జంట జలాశయాలను పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల్లో మృతి చెందిన వారికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించామని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఇప్పటివరకు క్షేత్రస్థాయిలోకి వెళ్లిందే లేదని, కానీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.**కేంద్రం లేఖ రాశారు.. సాయం చేయమని చెప్పండి...** భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన తెలంగాణకు సాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రనికి లేఖ రాశారని, నిధుల కోసం కలిసి పోరాడుదామని అన్నారు. జంట జలాశయాలకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## హరీష్ రావు ఎఫెక్ట్.. 10 మందిపై బదిలీ వేటు



**తొలి అక్షరం/రంగారెడ్డి,సెప్టెంబర్3:** పాలమాకుల గురుకుల విద్యార్థినుల ధర్నాకు దిగివచ్చింది ప్రభుత్వం.10 మందిపై బదిలీ వేటు వేసింది. తమ సమస్యలపై గళం విప్పి జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన కేజీబీవీ విద్యార్థినుల ధర్నాపై ప్రభుత్వం స్పందిం చింది.శంషాబాద్ మండలంలోని పాలమాకుల కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో పనిచేస్తున్న పదిమందిని ఒకేసారి బదిలీ చేశారు. వీరిలో బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారు. పాఠశాల ఎస్ఓతో పాటు ఉపాధ్యాయులను వేరే చోట్లకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.రంగారెడ్డి జిల్లా పాలమకుల గురుకు ల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, పట్లోల్ల కార్తిక్ రెడ్డి అడిగి తెలుసుకున్న సంగతి తెలిసిందే..

## భారీ విరాళం ప్రకటించిన ఎన్టీఆర్, విశ్వక్‌సేన్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్3:**తెలుగు రాష్ట్రాలకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ విరాళం ప్రకటించారు. తెలంగాణకు రూ.50 లక్షలు, ఏపీకి రూ.50 లక్షలను ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేస్తున్నట్లు మంగళవారం ట్విట్ చేశారు. భారీ వర్షాల వల్ల తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న బీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది. ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. అని ఎన్టీఆర్ తెలిపారు. మరోవైపు టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ కూడా ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.5 లక్షలు విరాళం అందజేశారు..



## తక్షణ సాయంగా 2వేల కోట్లు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రం దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి. ఆస్తి, ప్రాణ నష్ట పరిశీలనకు ప్రధాని మోదీని ఆహ్వానించాం. తక్షణమే రాష్ట్రానికి రూ.2వేల కోట్లు కేటాయించాలని కోరారు. వర్షం తగ్గినందున బురద తొలగించే పనులు అధికారులు ప్రారంభించాలి. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తే ఇళ్లలోని బురద తొలగించవచ్చు. విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది.. మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎంత ఒత్తిడి ఉన్నా హైడ్రా ఏర్పాటు చేసి ఆక్రమణలను కూల్చేస్తున్నాం అన్నారు. ప్రకృతి ప్రకోపిస్తే ఏం జరుగుతుందో మనం ఇతర రాష్ట్రాల్లో చూస్తున్నాం. చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది. ఆక్రమణలకు సహకరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయి. పేదల ప్రాణాలు పోయాక ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ కూర్చోదు. పువ్వాడ ఆక్రమణలు తొలగించాలని హరీశ్‌రావు డిమాండ్ చేయగలరా? ఆక్రమణల తొలగింపునకు హరీశ్‌రావు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తారా? చెరువులను ఆక్రమించిన వారు ఎంతటివారైనా తొలగించాల్సిందే. ఆక్రమణల తొలగింపునకు విధివిధానాలు రూపొందించాలని సీఎం రేవంత్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. హైడ్రా తరహాలో ప్రతి జిల్లాలోనూ ఒక వ్యవస్థను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించారు. చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం అని.. చెరువుల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆక్రమణలకు పాల్పడినది ఎంతటి వారైనా వదిలి పెట్టబోమని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి. మాజీ మంత్రి ఆక్రమణ వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయనే ఫిర్యాదులు వచ్చాయి. అమెరికాలో జల్సాలో మునిగి తేలుతున్న ఆయన.. ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నడు. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా హరీష్ రావు ఖమ్మం పర్యటనకు పోయిండు. ఖమ్మం మాజీ మంత్రి ఆక్రమణలపైన తొలగింపునకు హరీష్ రావు సహకరిస్తారా?అని ప్రశ్నించారు.680 మందికి పునరావాసం కల్పించాం. సీతారామ తండాలో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం. ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను ఒకే ప్రాంతానికి తరలించి అదర్శ కాలనీ నిర్మించాలని కలెక్టర్ కు ఆదేశించాం. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి రూ.10 వేల సాయం అందిస్తాం. తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానికి లేఖ రాశాం. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధాన మంత్రిని కోరుతున్నాం. దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలి. వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి. వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని అన్నారు.రదలు వచ్చినప్పుడు కేసీఆర్ పదేళ్లలో ఎప్పుడైనా పరామర్శకు వచ్చారా..? మాసాయిపేటలో పసిపిల్లలు చనిపోతే కేసీఆర్ పరామర్శించ లేదు. హైదరాబాద్ శివారులో పశు వైద్యురాలిని హత్యచేస్తే వెళ్లి చూడలేదు. మానవత్వం లేని మనిషి కేసీఆర్. ప్రతిపక్ష నేత ఎక్కడున్నాడు? ఎందుకు మాట్లాడటం లేదు? స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు.

## ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల్లో భారీ నష్టం

(మొదటి పేజీ తరువాయి)

తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులు ఉండి కూడా జిల్లా ప్రజలను కాపాడలేకపోయారని హరీష్ రావు విమర్శించారు. పాలనపై పట్టుకోల్పోయిన సీఎం.. ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ నష్టం జరిగిందన్నారు. కట్టు బట్టలు తప్ప తమవద్ద ఏమీ లేవని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీష్ రావు తెలిపారు. వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోల్పోయిన వస్తువులకు రూ. 2 లక్షల ఆర్థిక పరిహారం ఇవ్వాలన్నారు. ఎంతో మంది విద్యార్థుల సర్టిఫికెట్లు వరదలో కొట్టుకుపోయాయని.. వారి సర్టిఫికెట్లను వారికి ఇప్పించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. వరద బాధితులకు కనీసం మంచినీళ్లు, అన్నం కూడా అందించలేకపోయారని ప్రభుత్వం తీరుపై హరీష్ రావు ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం కారణంగా ఈ ఘోరం జరిగిందని హరీష్ రావు విమర్శించారు. వరదల కారణంగా 28 మంది చనిపోతే.. ప్రభుత్వం మాత్రం 16 మందిని మాత్రమే చూపిస్తోందని ఆరోపించారు. భక్త రామదాసు, పాలమూరు ప్రాజెక్టులు మునిగిపోయాయని.. దీనంతటికీ కారణంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే అని తూర్పారబట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణి కారణంగా వేల ఎకరాల్లో పంట నీట మునిగిందన్నారు. పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో పంట నష్టానికి రూ. 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారని.. ఇప్పుడు పంట నష్టానికి ఎకరాకు రూ. 30 వేలు ఇవ్వాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. అలాగే పొలాలు బాగు చేసుకోవడానికి రూ. 50 వేలు ఇవ్వాలన్నారు. అధికారంలో ఉండి.. ప్రతిపక్షం సహాయం చేయాలని అడుగున్నారని ప్రభుత్వం పెద్దల తీరుపై హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలన బాగుందని ప్రజలే అంటున్నారని పేర్కొన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కాగా, ఖమ్మం వరదల్లో చిక్కుకున్న బాధితులను కాపాడిన వారిని అభినందిస్తున్నట్లు హరీష్ రావు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా వరద బాధితులకు సహాయం అందిస్తామన్నారు. బుధవారం సిద్ధిపేట నుంచి 4 లారీలలో ఆహార పదార్థాలతో తమ నాయకులు బయలుదేరుతారని.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ నాయకులు సాయం అందించబోతున్నారని హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ నేతల తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికైనా తేరుకుని.. బాధితులను కాపాడాలని ప్రభుత్వానికి హరీష్ రావు సూచించారు.

## గచ్చిబౌలి స్టేడియంలో ఇంటర్ కాంటినెంటల్ కప్ టోర్నమెంట్ ప్రారంభించిన సీఎం రేవంత్




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్3:** మూడు దేశాలు పాల్గొనే ప్రతిష్టాత్మక ఇంటర్ కాంటినెంటల్ కప్ (4వ ఎడిషన్) 2024 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతోన్న టోర్నమెంట్‌లో ఇండియాతో పాటు మారిషస్, సిరియా దేశాల జట్లు తలపడతాయి. ఇండియా, మారిషస్‌ల మధ్య తొలి మ్యాచ్ ఓపెనింగ్ సెర్మనీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఇండియా, సిరియా, మారిషస్ దేశాల జరిగే ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నిర్ణయించడం పట్ల ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ క్రీడాభిమానులు, ముఖ్యంగా హైదరాబాద్ ఫుట్‌బాల్ ప్రియుల తరపున ఆటగాళ్లకు ముఖ్యమంత్రి స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను దేశ క్రీడా రాజధానిగా మార్చాలన్న తమ ప్రభుత్వ ప్రయత్నమని వివరించారు. టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం అన్ని జట్ల ఆటగాళ్లకు సీఎం శుభాకాంక్షలు తెలియజేశారు.మూడు జట్ల మధ్య మూడు మ్యాచులు (రౌండ్ రాబిన్ ఫార్మేట్) జరగనుండగా, సెప్టెంబర్ 6న మారిషస్ వర్సెస్ సిరియా, 9 వ తేదీన ఇండియా వర్సెస్ సిరియా జట్లు తలపడనున్నాయి. ఇంటర్ కాంటినెంటల్ కప్ 2024 ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ , క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి , ఆల్ ఇండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు కల్యాణ్ చౌబే , తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి , పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్ ఏర్పాటు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్3:** తెలంగాణలో విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రి ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి కమిషన్ ఏర్పాటు చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఛైర్మన్, ముగ్గురు సభ్యులతో విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. కమిషన్ ఛైర్మన్, సభ్యులను త్వరలో నియమించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నట్టు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల స్పష్టం చేశారు. ఇందులో భాగంగా విద్యాకమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

## ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**లేదా? రాష్ట్ర ప్రభుత్వమే రూ. 5లక్షలు ఇస్తోందా? అనే విషయంపై క్లారిటీ లేదని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి.. వారం రోజుల కంటే ఎక్కువ రోజులు ఉంటే రూ. 16వేలు, వారం లోపుల ఆస్పత్రిలో ఉంటే రూ. 4 వేలను ఆస్పత్రి ఖర్చులకు కేంద్రం ఇస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.అంటు వ్యాధులు సోకకుండా మెడిసిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17ఉత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శలు చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. 1948లో నిజాం లొంగిపోయిన రోజు... గణెళిష్ నిమజ్జనం ఒకేరోజు జరిగిందని చెప్పారు. మళ్లీ 75ఏళ్ల తర్వాత ఇది రిపేట్ అవ్వడం సంతోషమని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## తెలంగాణలో భారీ వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

కురుస్తాయని, ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.మధ్య విదర్భ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రస్తుతం బలహీనపడి పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతంలో కేంద్రీకృతమై ఉన్నట్లు చెప్పారు. దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 3.1కి.మీ ఎత్తు వరకు ఆవరించిన ఉందని వివరించారు. కోస్తాంధ్ర, యానాం పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 3.1 నుంచి 5.8కి.మీ వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని పేర్కొన్నారు.



## ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వనికి ప్రజలకు మధ్య వారధిగా నిలవండి

### - ఇనుగుర్తి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్3:** మూడు రోజులుగా తెలంగాణ రాష్టం లో ఎడతెరుపు లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ఎంతోమంది నిరా శ్రయులా య్యరని వరద ఇంట్లోకి చేరడం తో ప్రజలు భ్రయబంతులకు గురావుతున్నారని ప్రభుత్వనికి ప్రజలకు మధ్య కాంగ్రెస్ ప్రతి కార్యకర్త వారదిలా పనిచేయాలనీ ఇనుగుర్తి గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆపన్న హస్తం కోసం ప్రజలు రైతులు ఎదురుచూస్తున్న ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు సహాయం అందించాలని అన్నారు. వరదల వల్ల నిరాశ్ర యులైన కుటుంబాలకు బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణి చేస్తూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారికీ అండగా నిలవా లని గంజి రాజేందర్ రెడ్డి వేడుకున్నారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబా టులో ఉంటు వారికీ తగిన సూచనలు సలహాలు అందిస్తూ మేము అండగా ఉన్నామని ధైర్యాన్ని కల్పించాలని ఇనుగుర్తి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి కోరుకున్నారు.

## కార్లపై రాళ్ళదాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నర్సంపేట,సెప్టెంబర్3:** ఖమ్మంలో వరద భాదితులను పరామర్శించి సహాయం చేయటా నికివెళ్ళిన వారి పై దాడి హేయమై న చర్య.రేవంత్ రెడ్డి ఖమ్మంలో ఉన్న సమయంలోనే ఈ దాడి జరి గింది.తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ ది.ఎన్నో త్యాగాలు,పోరాట స్ఫూర్తి గల సైనికులున్న పార్టీ బీఆర్ఎస్. మాకు ఈ దాడులు కొత్తకాదు బీఆర్ఎస్ దాడులు చేయాలనుకుంటే ముఖ్య మంత్రి ఖమ్మం నుండి హైదరాబాద్ వెల్లేవారా?బీఆర్ఎస్ ఇలాగే దాడులకు పాల్పడితే తెలంగాణలో అదికార పార్టీ శాసనసభ్యులు,ఎంపీలు తమ నియోజకవర్గాల్లో తిరగగలరా? అని హెచ్చరించిన పెద్ది సుదర్శన్ రెడ్డి.పరిపాలన చేతకాక.సహాయం చేసేవీళ్ళపైదాడులుపూర్తిఆక్షేపనీయం అదికారంలో ఉన్న కాంగ్రేస్ పార్టీ ప్రతిపక్షంపై రాళ్ళదాడులకు పాల్పడితే ప్రతిపక్షంలో ప్రజలపక్షాన నిలబడే మేమే వేటితో దాడులు చేయాలి..?దాడుల సంస్కృతి బీఆర్ఎస్ ది కాదు.తెలంగాణ అభివృద్ది కావాలనే మా ఏకైక లక్ష్యం..ఈ దాడిని తీవ్రంగా ఖండి స్తున్నామని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

## ప్రజా సేవ చేయాల్సిన సమయంలో... ప్రతిపక్షాలపై దాడులా

### - మాజీ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై దాడిని ఖండిస్తున్నా

### - ఇనుగుర్తి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య

**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్3:** ఇనుగుర్తి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య , ఖమ్మం జిల్లాలో తీవ్ర వర్షాపాతం, వరదలు కారణంగా నీట మునిగిన కాలనీలు, ఇబ్బంది పడుతున్న ప్రజలను పరామర్శించడానికి అదేవిధంగా అండగా నిలిచేందుకు వెళ్లిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తున్నా అని మాజీ చీఫ్ విప్, అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య అన్నారు. ప్రజా సేవ చేయాల్సిన సమయంలో... ప్రతిపక్షాలపై దాడులా అని ప్రశ్నించారు. బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఖమ్మం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కి చెందిన ప్రజా ప్రతినిధులు ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటున్నారని ఈర్షతోనే దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజలకు ఆపత్కాలంలో అండగా ఉండలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. ప్రజలు ఎప్పుడూ క్షేమంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ కోరుకుంటుందని, కానీ గతంలో దురదృష్టవశాత్తు జరిగిన వరదలు, విపత్తులను కేసీఆర్ సర్కార్ సమర్ధవంతంగా ఎదుర్కొందని వివరించారు. చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.



## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝూన్సీ రెడ్డిలను కలిసిన తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ స్టేట్ బ్యూరో పస్తం సాంబ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్3:**తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ స్టేట్ బ్యూరో పస్తం సాంబ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి హనుమండ్ల ఝూన్సీ రెడ్డి లను విదేశాల నుండి స్వదేశం వచ్చిన సంధ్భంగా మంగళవారం వారిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సన్మానించారు.కాకిరాల హరిప్రసాద్,పస్తం సాయి క్రిష్ణ,మహేష్ బాబు తదిరులు పాల్గొన్నారు.

## వర్షంతో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి

### - మహబూబాబాద్ డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్3:** వర్షంతో ముంపుకు గురైన ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు ఆహారం,త్రాగు నీరు విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లైతే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులలో చికిత్స తీసుకోవాలని మహబూబాబాద్ డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్ తెలియజేశారు. మంగళవారం సీతారాం తండాలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరములను ఆయన సందర్శించి ప్రజలకు మరియు వైద్య సిబ్బందికి తగిన సూచనలు చేయడం జరిగింది. అలాగే ప్రజలను కూడా కలసి వారి ఆరోగ్య సమస్యలను కూడా తెలుసుకున్నారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ప్రోగ్రామ్ అధికారులకు మరియు సబ్ యూనిట్ ఆఫీసర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో రానున్న రోజులలో కీటక జనిత వ్యాధులు మరియు నీటి కాలుష్యం వ్యాధులు సంభవించే అవకాశం ఉందని దానికి తగిన చర్యలు తీసుకోవాలని వారికి ఆదేశాలు జారీ చేశారు, కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలినట్లయితే యాంటీ లార్వెల్ మెజర్స్ మరియు దోమల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలను తూచా తప్పకుండా అమలు చేయాలని పేర్కొన్నారు.అంతేకాకుండా స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందితో కానీ,మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని ఎక్కడైనా నీరు కలుషితమై ఉన్నట్లయితే ఆ నీటిని క్లోరినేషన్ చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ సుధీర్ రెడ్డి,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల,డాక్టర్ శ్రవణ్, సబ్ యూనిట్ అధికారులు ఒబిలిశెట్టి రామకృష్ణ,ఆరోగ్య విద్యా బోధకులు పురుషోత్తం,హెల్త్ సూపర్వైజర్ పైముద్దీన్, ఎంటమాలజిస్ట్ రవి,లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యలపై అధికారులతో చర్చించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్3:** ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయంలో మున్నేరు వరద బాధితులకు కోసం నిత్యావసర సరుకులు, బట్టలు, దుప్పట్లు అందించేందుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు.వరద సహాయక చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టాలన్ని ఆదేశించారు. అదనపు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి బురదను తొలగించాలని సూచించారు.అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్ధవంతగా నిర్వహించాలని తెలిపారు. స్థానిక ప్రజలకు తాగునీరు, బోజనంతో పాటు ప్రత్యేకంగా పాలు అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డి.ఆర్.డి.ఏ.సన్యాసయ్య,రాయల నాగేశ్వరరావు, కమర్తపు మురళీ అధికారులు తదితరులు ఉన్నారు.



## వర్ష ప్రభావిత ప్రాంత బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### - వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కెఆర్ నాగరాజు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్3:** మహబూబాబాద్ జిల్లాలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను, పంటలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,మంత్రి ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ప్రభుత్వ విప్ జాటోట్ రామచందర్ నాయక్,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు,డాక్టర్ మురళీ నాయక్ లతో కలిసి పర్యటించారు.అనంతరం మరిపెడ మండల పురుషోత్తమాయగూడెం సమీపంలోని ఆకేరువాగుపై ఉన్న 365 జాతీయ రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా రోడ్డు ధ్వంసం కాగా ఆ ప్రాంతాలను పరిశిలించారు. మరిపెడ మండలం సీతారాం తండా,ధర్మారం తండా లో పర్యటించారు.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ....వరదల కారణంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు.అమెరికాలో కేటీఆర్ ఎంజాయ్ చేస్తూ ఇక్కడి వరదల్లో మంత్రులు,ఎమ్మెల్యేలు పనిచేయడం లేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుంట్ల కుటుంబం దోచుకున్న లక్షల కోట్లల్లో వేల కోట్లు బాధితులకు సహాయం కింద ఇవ్వాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం వరద బాధితులకు అండగా ఉంటుందనే విశ్వాసాన్ని ఇచ్చేందుకే మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తున్నారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.

## వరద బాధితులను ధైర్యంగా ఉండాలని ఓదార్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్3:** వరద సహాయక చర్యల్లో వేగం పెంచి, బాధితులకు తోడ్పాటు నివ్వాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి మంగళవారం ఖమ్మం రూరల్ మండలం వాల్యా తాండ,కస్న తాండ, తనకంపాడు గ్రామాల్లో పర్యటించి వరద బాధితులను అధైర్య పడొద్దని, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మంత్రి ఇంటింటికి తిరిగి వరద నష్టాన్ని పరిశీలించారు. ఇండ్లు,వస్తువులు,షాపులు,పంట పొలాలు నష్టపోయిన ప్రతి ఒక్క బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.ఆకేరు వాగు ను పరిశీలించి,దెబ్బతిన్న బ్రిడ్జి పునరుద్ధరణకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కస్నతండాలో ఫర్టిలైజర్ షాపు సరుకుతో సహా వరదలో కొట్టుకు పోవడం జరిగిందని తెలుపగా,మంత్రి పరిశీలించారు.బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు.రెవెన్యూ అధికారులు ఇంటింటికి వెళ్లి, క్షేత్ర స్థాయిలో నష్ట అంచనాలు చేయాలన్నారు.వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనాలు చేపట్టాలన్నారు.త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు.విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్, తెగిన విద్యుత్ వైర్ల మరమ్మత్తులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలన్నారు.దెబ్బతిన్న రహదారుల,కల్వర్టుల మరమ్మతులు చేపట్టి, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ,ప్రజలకు ఆరోగ్య విషయాల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.బాధితులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి.గణేష్,ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు,పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి,ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలాన ఆపద్బాంధవుడు

### - వరద బాధితులకు అన్నదానం- వరద బాధితుల పట్ల మనసున్న మారాజుల -ఔదార్యం చాటుకున్న ఏట్కూరి ఉపేందర్ - ప్రత్యేకంగా వంటల తయారీ ఉదయం టిఫిన్, 2పూటలా భోజనం

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్3:** రాకాసి తండా వరద బాధితుల పునరావాస కేంద్రంలోని బాధితులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.తిరుమలాయపాలెం మండల పరిధిలోనికి కేశవాపురం గ్రామానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి.ఏట్కూరి ఉపేందర్ ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరద ప్రభావంతో కొట్టుకుపోయిన రాకాసి తండా ప్రజలు సర్వం కోల్పోయి జల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలో పునరావాస కేంద్రంలో ఉంటున్న 300మంది కి కాలే కడుపులతో పట్టెడన్నం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు మేమున్నామంటూ భరోసాఇస్తు వారికి అల్పాహారంతో పాటు రెండు పూటలా కడుపునిండా కమ్మని భోజనం పెట్టి ఆకలి తీరుస్తున్నారు.పునరావాస కేంద్రంలో ఉంటున్న వారికే కాదు.వారి బంధువులకు..కూడా కడుపునిండా భోజనం పెట్టి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కరోనా కష్టకాలంలో కూడా మండల పరిధిలో ఉన్న చాలా కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు కూరగాయలు మందులు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పివి రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్,ఎంపిఓ సూర్యనారాయణ,అజ్మీర తండా పంచాయతీ కార్యదర్శి అనూష,జోగులపాడు పంచాయతీ కార్యదర్శి ప్రియాంక ఏట్కూరి వంశీ ఏట్కూరి వెంకటేశ్వర్లు చామకూరి శరత్ బెజ్జనబోయిన ఉపేందర్ జక్కుల వీరన్న వీరెల్లి నవీన్ ఈదుల శ్రీను ఈదుల సుధీర్ ఈదుల సాలయ్య కోతల మల్సూర్ గంగుల వెంకటేశ్వర్లు దొడ్డకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# అధిక వర్ష పాతంతో రైతులకు తప్పని తిప్పలు

**- ఎకరాలలో నీట మునిగి పోతున్న పంటలు**

**- దిక్కుతోచని పరిస్థితిలో గ్రామీణ రైతాంగం**

**- పెట్టిన పెట్టుబడి కూడా రాలేని పరిస్థితులు**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్3:** ఇటీవలి కాలంలో వర్షాకాలంలో తరచుగా సంభవిస్తున్న వాతావరణ మార్పులు అల్పపీడన ద్రోని ప్రభావం తదితర ప్రకృతి వైపరీత్యాల కారణంగా కురుస్తున్న మోతాదుకు మించిన వర్షాలు ఈదురుగాలులతో కూడి వాన బీభత్సం సృష్టిస్తుంటే పట్టణాలు గ్రామీణ ప్రాంతాలు సైతం జలదిగ్బంధానికి అడపాదడప గురవుతూ జల దారులుగా ప్రవహిస్తున్న వర్షపు నీటితో జనజీవనం అస్తవ్యస్తమవుతుంటే ఒకవైపు గ్రామీణ ప్రాంతాల్లో పంటలు నీట మునిగిపోతూబో రైతులు తలడిల్లి పోతున్నారు అకస్మాత్తుగా వస్తున్న వాతావరణ మార్పులతో అన్నదాత రైతన్న పంటలను కోల్పోయి పెట్టిన పెట్టుబడి చేతికందకుండా దిగుబడి పూర్తిగా కోల్పోయి నష్టాల ఒడిలో కూరుకుపోయి నేలకొరిగిన పంటలను చూస్తూ కన్నీటి పర్వంతం అవుతున్న రైతన్నల ఆవేదన వర్ణాతీతమే వ్యవసాయాన్ని కష్టాన్ని నమ్ముకుని కుటుంబాన్ని పోషించుకునే రైతాంగం తరచుగా వర్షాకాలంలో మోతాదుకు మించి పడుతున్న వర్షాలతో వ్యవసాయరంగం లోని బిన్న పరిస్థితులతో అనేక సమస్యలతో సతమతం అవుతుండం మరో ఎత్తు అవుతుంది.

**వర్ష బీభత్సంతో నీట మునిగిపోతున్న పంటలు:** దేశానికి వెన్నెముక అన్నం పెట్టే రైతన్న పొలాన్ని దుక్కిదున్ని పంట పండించిస్తే అల్ప పీడన ద్రోణి ప్రభావంతో అకాల వర్షాలతో చేతికి వస్తుందని అనుకున్న పంట కనుల ముందే చూస్తుండగానే మొత్తం భూమిపాలై నష్టపోవడంతో పంటలు కోల్పోయిన రైతన్న కళ్ళల్లో కన్నీళ్లు తిరూగుతుండటం సహజమే సన్నకారు చిన్నకారు రైతుల ఆర్థిక పరిస్థితి పండించే పంటపై ఆధారపడి ఉన్నా మధ్యలో వచ్చే ఆకస్మికంగా వచ్చే ప్రకృతి భీభత్సం వలన పంట కోల్పోయిన రైతన్నల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది భూమిని నమ్ముకుని బతుకుతున్న రైతన్నలు చాలా ఎకరాలలో సాగు చేసిన మొక్కజొన్న పత్తి వరి లాంటి వాణిజ్య పంటలు ఎదుగుతున్న తరుణంలో అధిక వర్షాల ప్రభావంతో పంట మొత్తం నేలకుఒరిగి పోతే అన్నదాత దిగులుగా నష్టపోయిన పంటను చూస్తూ ఎవరో వస్తారని ఏదైన సహాయం చేస్తారేమోనని ఆశతో అల్లాడిపోతున్న రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించే విధంగా నష్టపోయిన పంటకు పరిహారం చెల్లించే విధంగా పూర్తి సహాయ సహకారాలు అందించాల్సి ఉందేమో.

**రాజకీయాలకతీతంగా రైతులను ఆదుకోవాలి...** వ్యవసాయ రంగంలో ప్రకృతి వైపరీత్యాల ప్రభావంతో అధిక వర్షాలతో పంటలు నీట మునిగిపోవడం వలన రైతులు నష్టపోతున్న తరుణంలో అలాంటి రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం రాజకీయ పార్టీలు రైతుల పక్షాన నిలబడి రైతులను రాజకీయ స్వప్రయోజనాలను పక్కనపెట్టి నష్టపోతున రైతుల కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా పార్టీలతో సంబంధం లేకుండా రాజకీయాలకు అతీతంగా రైతులకు అండదండలు అందించాల్సిందేమో .ఈ క్రమంలో ప్రభుత్వాలు విపక్షాలు సమాజంలోని వివిధ సహకార స్వచ్ఛంద సంస్థలు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు మేధావులు అందరు కలిసి సమన్వయంతో రైతులకు కలుగుతున్న నష్టాలను భర్తీ చేసే విధంగా కార్యచరణ ఉన్నప్పుడే దేశంలో ప్రతి రైతు వ్యవసాయ రంగం వైపు మొగ్గు చూపడమే కాకుండా దేశాభివృద్ధిలో రైతే రాజుగా కలకాలం వర్ధిల్లగలుగుతాడని ఆశించే వారు లేకపోలేదు.( **దాడిశెట్టి** )


# ఆధ్యాత్మిక సమాచారం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం

**- న్యాయవాది దాస్యం రంగనాధ స్వామి**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్3:** యదాద్రి భువనగిరి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం తెలంగాణ రాష్ట్రం, భువనగిరి సమీపంలోని మానేపల్లి హిల్స్‌లో నిర్మింపబడింది.మార్చి,2024 ప్రారంభము జరిగింది. తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలువై విశాలమైన ఆలయ కట్టడం ఈ ఆలయం శ్రీ వెంకటేశ్వర స్వామికి అంకితం చేయబ డిన హిందూ దేవాలయం, మానేపల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఈ దేవాలయం నిర్మించగా శ్రీశ్రీశ్రీ పరమహాహంస పరివ్రా జకాచార్య చినజీయర్ స్వామి వారి చేతుల మీదుగా పాంచరాత్ర ఆగమన ముతో నిత్య పూజలు, కళ్యాణములు,సువర్ణ పుష్పాభిషేకము అర్చనా ది హెూమాలు జరుగుతున్నాయి.సుమారు 22 ఎకరాల విస్తీర్ణం ప్రాచీన శిల్పకల విశాలమైన మండపాలు ఎత్తయినా రాతి స్తంబా లు ఆలయ గోపురాలు విమాన గోపురం, గర్భాలయంలో 12అ డుగుల ఎత్తయినా స్వామి వారి విగ్రహము తో పాటు అలివేలి మంగమ్మ,ఆండాల్ అమ్మవారు,మధన గోపాల స్వామి కొలువై భక్తులకు దర్శనం ఇస్తున్నారు.



అంజనేయ గరుడల్వార్ నమ్మల్వార్ శ్రీ రామానుజుల సన్నిధి నెలకొని దర్శనానానికి భక్తుల కోరికల కొంగుబంగారంగా నిత్య అన్నధానముతో కిటకిటలాడుతూ దర్శనం చేసుకొని భక్తులు పునీతుల వుతున్నారు. తిరుమలను తలపించ్చే విధంగా స్వర్ణగిరి స్వర్ణమయముగా తేజరిల్లుతుంది.ఈ సందర్భంగా వికాస తరంగిణీ కార్యదర్శి సందర్శించి ఆలయ సమాచారం ఇవ్వడం జరిగింది.

# సహాయక చర్యలను చేపట్టిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**- నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్3:** మున్నేరు వరద ముంపు ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్,వెంకటేశ్వర నగర్,బతుకమ్మ ఘాట్ రోడ్డు, ప్రకాష్ నగర్, మోతీనగర్,వినాయక ఘాట్, కాలువకట్ట లలో చేపడుతున్న సహాయక చర్యలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి మంగళవారం తనిఖీలు చేశారు.కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ పరిస్థితులను పరిశీలిస్తూ బాధితులకు ధైర్యం కల్పించారు. అధైర్య పడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ ఇంటింటికి తిరిగి బాధితుల నష్టాన్ని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు, వరదలు సృష్టించిన కష్టాలను కన్నీళ్ల చూస్తున్నట్లు, వాటినుండి సాధ్యమైనంత ఉపశమనం కల్గించేందుకు దగ్గరికి వచ్చామని వరద ముంపు బాధితులకు భరోసా ఇచ్చారు. కాలనీలలోని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందిస్తున్నామన్నారు. వీధులలో పేరుకుపోయిన బురదను శానిటేషన్ సిబ్బందితో శుభ్రపరుస్తున్నట్లు తెలిపారు. ఇళ్లలలో తడిచిన బియ్యం, నిరుపయోగమైన వస్తువులను ట్రాక్టర్లతో ఎత్తివేసే పనులు జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముంపు ప్రాంత నిరాశ్రయులకు తక్షణమే నిత్యవసర సరుకులు, దుప్పట్ల పంపిణీకి ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. ఆస్తి నష్టం అంచనాలు తయారు చేసేందుకు అధికారుల బృందం ప్రత్యేకంగా తిరుగుతున్నారని, తక్షణ పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రకృతి నష్టంతో జరిగిన ప్రమాదం కాబట్టి అందోళన చెందవద్దని, సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు. కలెక్టర్ మున్నేరు ప్రవాహం ను పరిశీలించారు. పైన నుండి వచ్చే వరదను అంచనా వేయాలని అధికారులకు అదేశించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్,అధికారులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**- బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం - మండల అధ్యక్షులు రమేష్**

**- జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి**

**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్3:** మండలం లోని పకిరాతండా గ్రామపంచాయతి లో ఉన్న



బుడ్డి తండ మొన్న కురిసిన వర్షానికి సర్వం కోల్పోయి దిక్కు తోచని స్థితి లో ఉన్న వరద భాదితులకు మేము మీకు అన్ని విధాలుగా తొడ్పాటు ఉండి ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది ప్రభుత్వం మీకు అన్నివిధాలుగా ఆదుకుంటుంది మీరు దైర్యం గా ఉండండి తండ వాసులకు ధైర్యం కల్పించి వారికీ నిత్య వసర సరుకులు పంపిణి చేసిన నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకుల రమేష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసోజు రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి జిల్లా నాయకులు ఎర్రి లింగారెడ్డి , ఎస్టి సెల్ మండల అధ్యక్షులు దాస్రు నాయక్ మండల ప్రధాన కార్యదర్శి శేరి రామక్రిష్ణ బొబ్బ అశోక్ రేడ్డి దేవీలాల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీరోల్ ఎస్సై నగేష్‌ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్3:** భారీ వర్షం ధాటికి మరిపెడ మండలంలోని సీతారాం తండాను వరద ముంచెత్తింది. దీంతో సమాచారం అందుకున్న సీరోల్ ఎస్సై నగేష్ నగేష్ తన సిబ్బందితో వెళ్ళి ప్రజలను ఎత్తైన ప్రదేశంలోకి తరలించడంతో పాటు ఓ వృద్ధురాలిని స్వయంగా ఎస్సై నగేష్ జోలె కట్టి ఎత్తుకొని వెళ్ళారు. ఎస్సై చూపిన ప్రతిభ, ధైర్య సాహసాలకు ఎస్సై నగేష్ ను సీఎం రేవంత్ రెడ్డి సాల్వతో సత్కరించి అభినందించారు. డోర్నకల్ ప్రజలు ఎస్సైని అభినందించారు



# అధైర్య పడకండి.. అండగా ఉంటాం

**- సమ్మె గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్**





**తొలి అక్షరం/నెల్లికుదురు(కేసముద్రం),సెప్టెంబరు3:** అధైర్య పడకండి అండగా ఉంటామని సమ్మె గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితులకు హామీ ఇచ్చారు. మంగళ వారం మండలోనివిలెజ్ కేసముద్రం నకుఆటో డ్రైవర్ సురేష్ కుటుంబాన్ని పరామర్శించి సమ్మి గౌడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మలిశెట్టి వీరయ్య దశదినకర్మకు 50 కేజీల బియ్యం అందజేయాగా కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మలిశెట్టి సురేష్ తండ్రి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికుల ద్వారా సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేయడమే కాక మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని,భరోసా కల్పించి నేడు వీరయ్య దశదినకర్మకు 50 కేజీల బియ్యం అందజేశారు. సమ్మీ గౌడ్ మాట్లాడుతూ నిరు పేదలు ఎవ్వరికీ ఆపద వచ్చినా తనవంతు సహాయం చేయడం లో కృషి చేస్తానన్నారు.గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి,పద్మశాలి సంఘం మండలం అధ్యక్షులు సామల నర్సయ్య, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాసాడి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎన్నమాల మహేందర్ లు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిలువేరు సాయి గౌడ్,గండి వీరేందర్,కొండేటి కళాధర్,పద్ధతి ప్రశాంత్ గౌడ్,గాజుల ఆశిష్ తేజ,ఎస్కే.అమీర్,కీర్తి సమ్మయ్య,గుండు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ జర్నలిస్టు "శ్రీధర్"

**- జర్నలిస్టు శ్రీధర్‌ను సన్మానించి మీడియా మిత్రులు, ప్రజా సంఘాల నాయకులు**

**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్3:** నెల్లికుదురు మండల కేంద్రము నకు చెందిన జర్నలిస్టు జిలకర శ్రీధర్ ను మండల కేంద్రము నకు చెంది మీడియా ప్రతినిధులు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఇటీవలి భారీ వర్షాలకు మండలంలోని రావిరాల గ్రామంలో వర్షాలకు చెరువు కట్ట తెగింది, నీరంత ఊర్లోకి ప్రవేశించింది ఎక్కడివారక్కడ బ్రతుకు జీవుడా అంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ ఎత్తుగా ఉన్న ఇళ్లలోకి వెళ్ళారు.చూస్తుండగానే వరద నీరు గ్రామాన్ని చుట్టుముట్టింది, ఓ రేకుల ఇంట్లో ఉన్న వృద్ధులు నీటిలోంచి వెళ్ళలేక ఇంట్లోనే చిక్కుకు పోయారు. గమనించిన ఎలక్ట్రానిక్ మీడియా కు చెందిన బహుజన టివి జర్నలిస్టు జిలకర శ్రీధర్ ఓ వ్యక్తి సహాయంతో వెంటనే నిచ్చెన తీసుకొని రేకుల ఇంటిపై ఎక్కి అదే నిచ్చెనతో ఇంట్లోకి దిగి సురక్షితంగా వృద్ధ దంపతులు వైపున మోసుకొని తీసుక రాగలిగారు.జర్నలిస్టు ధైర్యసాహసాలు గ్రామాల్లో ఎవరు చేయకపోవడం, వృద్ధ దంపతులను కాపడంలో శ్రీ ధర్ సాహసానికి మెచ్చి అభినందించి ఘనంగాసన్మానించారు. సన్మానించిన వారిలో కిసాన్ కాంగ్రెసు రాష్ట్ర కోఆర్డినేట్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్స్ ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్.మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్.జర్నలిస్టులు బొడ్డు అశోక్,మస్కపురికుమారస్వామి .నాయకులు దాసరి ప్రకాష్ మాధరి ప్రశాంత్ పేరుమాండ్ల మల్లేష్ గౌడ్లు పాల్గొన్నారు.



# సహాయక చర్యలు ముమ్మరం చేయండి

**- కలెక్టర్‌కు సూచించిన ఎంపీ రఘురాం రెడ్డి**
**- కవిరాజ్ నగర్‌లో పర్యటన**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్3:** వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘు రాం రెడ్డి కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్ కు సూచించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి మంగళవారం నగరంలోని 47వ డివిజన్ కవిరాజ్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. బురదలోనే ఇంటింటికీ తిరిగి వరద బాధితులను పరామర్శించారు. సమాచారం తెలుసుకున్న కలెక్టర్ ఆ ప్రాంతానికి వచ్చి ఎంపీని కలవగా.. ఫైరింజన్‌ల ద్వారా వీధుల్లో బురదను శుభ్రం చేయించాలాని సూచించారు. తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. నిరంతరం క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి..ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, యువజన నాయకుడు ఉత్తేజ్ నాయక్ పాల్గొన్నారు.

# అకాల వర్షంతో బంధం చెరువు కట్ట తెగిపోవడంతో రైతులను ఆదుకోవాలి

**- పలు శాఖల అధికారులకు రైతులు వినతి పత్రం**



**తొలి అక్షరం/నరసింహుల పేట,సెప్టెంబర్3:** నర్సింహులపేట మండల కేంద్రంలో బంధం చెరువు కట్ట తెగిన సంఘటనలో ముదిరాజ్ సొసైటీ వారు అలుగులో ఇనుప కంచె,జాలీలు,వలలు పెట్టడంతో చెత్త చెదారం అడ్డుతగిలి బయటికి వెళ్ళలేక ఆ వత్తిడి కట్ట మీద పడడంతో తెగిపోయిందని ఆయకట్టు రైతులు యాభై మందితో సంబంధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని...స్థానిక డిప్యూటి తహశీల్దార్ సంజీవకు,మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ కు వినతి పత్రం మంగళవారం అందజేశారు..పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.అల్వాల నవీన్. బక్కయ్య. బొమ్మిశెట్టి వెంకన్న. రాములు. తాడపైన వెంకన్న. వెన్నం పుల్లారెడ్డి .వెంకన్న. గుండాల బిక్షం. సోమిరెడ్డి. భోగి సుదర్శన్. తోపాటువంద మంది రైతులు పాల్గొన్నారు

# మెట్‌పల్లిలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్

**తొలి అక్షరం/కోరుట్ల, సెప్టెంబర్ 3:** మెట్ పల్లి మున్సిపల్ లోని 17వ వార్డు మరియు 20వ వార్డులో అడిషనల్ కలెక్టర్ శ్రీ గౌతమ్ రెడ్డి వెంకట్రావు పెట్ చెరువు మత్తడి నుండి వచ్చే నీటి ప్రవాహాన్ని మరియు నేషనల్ హైవే డివైడర్ పైన నాటిన మొక్కలను కటింగ్ చేస్తుండగా పరిశీలించారు శ్రీ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హైవే డ్రైనేజ్ కాంట్రాక్టర్ కట్టకుండా వదిలిపెట్టిన డ్రైనేజీలు కట్టించాలని అధికారులకు ఆదేశించారు మురికి కాలువల చుట్టూ పెరిగి ఉన్న గడ్డిని తొలగించాలని డివైడర్ల మధ్యలో పూల మొక్కలు పెట్టాలని తెలి పినారు ఎక్కడైనా లోతట్టు ప్రాంతా ల్లో నీటి ప్రవాహం ఉన్నచో అక్కడి ప్రజలను అప్రమత్తం చేయాలని పెద్దనాళాలో ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించినారు. మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఇన్చార్జి సానిటరీఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పాల్గొన్నారు.



# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న వివరాలు సేకరించాలి

**- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్3:** జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తహసిల్దార్స్, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, మండల పంచాయితీ విస్తరణ అధికారులు,సంబంధిత అధికారులతో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గృహాలు, ప్రాణ, ఆస్తి, పశు, నష్టం, పంట నష్టం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన జరిగిన సందర్భంలో, జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు , వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు, రోడ్లు, చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, పశు సంపద, పంట, నష్ట వివరాలు, పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేసుకొనుటకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వెంట వెంటనే సర్వేలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం తో గ్రామాలు పట్టణాల్లో సానిటేషన్, నిర్వహించాలని, అవసరం అయిన చోట అధికంగా సిబ్బందిని కేటాయించుకోవాలని సూచించారు,విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు, జిల్లా స్థాయిలో పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీ , లలో రేపటినుండి వెంటనే ఇంటింటి సర్వే నిర్వహించి ముఖ్యమంత్రి గారు సూచించిన సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు, రోడ్లు, భవనాలు, చెరువులు వాగులు డ్యామేజ్ కూడా చేపట్టాలని, ఈ వరదల కారణంగా గ్రామాలలో సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, పాసుబుక్కులు పోగొట్టుకుంటే వాటికి సంబంధించి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, జెడ్పి సీఈవో నర్మదా, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి , ఐ బి, , పి ఆర్, ఈ ఈ అన్ని జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- ఎవ్వరినీ కదిలించిన కన్నీరే: మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్**



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్3:** తుఫాన్ ప్రభావంతో వరదల్లో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ డిమాండ్చేశారు.మంగళ వారంమండలంలోనిరావిరాల ,ఆలేరు ,గ్రామాలలో శంకర్ నాయక్ ఏనుగుల ,రాకేష్ రెడ్డి.లు పర్యటించగా ఇటీవల అకాల వర్షాలు కురిసిన గ్రామాలకు వెళ్లి బాధితులకు గుండె దైర్యం చెప్పి వారీ ఇంటిలోకి నీరు రావడం,ఎవ్వరినీ కదిలించిన కన్నీరే మిగిలిందని వరద బాధిత కుటుంబాలను చూసి చలించి పోయారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ చెరువు కట్టలు తేగిపోయి ప్రజలకు, రైతులకు చాల తీవ్ర నష్టం జరిగిందని రైతులపొలాలు పూర్తిగా నష్టపోడం జరిగిందన్నారు.ప్రభుత్వం తక్షణమే పరిశీలించి వెంటనే స్పందించి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఎకరానికి 30,000, రూపాయలు, ఇళ్లు కూలిన వారికి 5 లక్షల రూపాయలు, వారికి నిత్యవసర వస్తువుల, స్కూల్ పిల్లలకు, నోట్స్ ,బుక్స్ వెంటనే ఇవ్వాలి ప్రభుత్వ ఇవ్వాలని కోరారు.ఇళ్లకు నీళ్లువచ్చినవారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.48 గంటలు ఐన ప్రభుత్వం చర్యలు తీసుకోక పోవడం బాదకరమని విమర్శించారు . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపి ఎర్రబెల్లి మాధవి, పీఏ సీస్ చైర్మన్ గుండా వెంకన్న తాజా మాజీ సర్పంచ్ ఉబ్బనిఅనిల్ ,ఆకుల జగయ్య ఉప సర్పంచ్ శ్రీసత్యనారాయణ ,అక్కెర వెంకన్న ,మునిగంటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహాలాకు నివాళులు

**- పాడే మోసిన సమ్మి గౌడ్ పౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్**



**తొలి అక్షరం/నెల్లికుదురు(కేసముద్రం)సెప్టెంబర్3:** కేసముద్రం మండలంలోని వివిధ అనారోగ్యకారణాలవల్లమృతి చెందిన మృతుల పార్థివ దేహాలాకు నివాళులు అర్పించిన సమ్మిగౌడ్ పౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్.మంగళ వారం మండలంలోని కేసముద్రం పట్టణం ఎర్రగడ్డ కాలానికి చెందిన సింగం శెట్టి కృష్ణ మూర్తి .జమలాపురం గ్రామానికి చెందిన ఈదుల కొమురయ్య లు అనారోగ్యంతో మృతి చెందాగా విషయం తెలుసుకొని మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ కేసముద్రం పట్టణం ఎర్రగడ్డ కాలనీకి చెందిన సింగంశెట్టి కృష్ణమూర్తి వారి కుమారులు బ్రతుకుతెరువు కోసం అంబేద్కర్ సెంటర్లో కుసుమ శ్రీ కంగన్ హాల్ పెట్టుకుని వారి కుటుంబం జీవనం కొనసాగిస్తుండగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద ఉధృతిలో షాపులోని సరుకులన్నీ కొట్టుకొని పోగా నష్టం జరిగిందన్న మన్నోవేధనతో గుండెపోటుకు గురై మృతి చెందడం జరిగిందన్నారు. కృష్ణ మూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.కుటుంబ సభ్యులైన మృతుని భార్య లక్ష్మి, కుమారులు అనిల్ మధుకర్ కుమార్తెలు మణెమ్మ శ్రీలత లను పరామర్శించి ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగాఅంతక్రియ అంతిమ యాత్రలో పాల్గొని సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్పాడే మోశారు. అదేవిధంగా జమలాపురం గ్రామానికిచెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది ఈదుల ప్రభాకర్ తండ్రి ఈదుల కొమురయ్య మృతిచెందాగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు మృతుని భార్య పద్మ, కుమారులు ప్రభాకర్, యాకన్న, వెంకటేష్, కూతురు రజితలను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉండి ఆర్థికంగా తోడ్పడు తానని తెలిపారు .సమ్మి గౌడ్ పౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ఈ పరామర్శలో వారి వెంట సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు గండి వీరేందర్,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్, ఆగే రాము, ఖాసీం, ఆగే చిన్న వెంకన్న,మదార్,జల్లంపల్లి సుధాకర్,జల్లంపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యాధుల కాలం.. జర పైలం....వైద్యులారా వందనం

**- వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలు**
**- పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు**
**- మలేరియా, టైఫాయిడ్, డయేరియా, డెంగీ తదితర రోగాలు ప్రబలే అవకాశం**
**- రాకాసి తండా, జల్లేపల్లి గ్రామాలలో హెల్త్ క్యాంపులు**
**- అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది**






**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్3:** వర్షాకాలం వచ్చేసింది. ఇటీవల దంచికొడుతున్న వానలకు మలేరియా, టైఫాయిడ్, డయేరియా, డెంగీ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ ప్రజలను అప్రమత్తం చేస్తున్నది. అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు రోగాల బారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నది.వానకాలమంటేనే వ్యాధుల సీజన్. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వాతావరణం మొత్తం మారిపోయింది. చల్లగా ఉంటున్నది. గుంతల్లో నీరు నిలిచిన ప్రదేశాలతో పాటు మురుగు కాల్వల్లోనూ దోమలు, ఈగల వ్యాప్తి ఎక్కువవుతుంది. ముఖ్యంగా కలుషిత నీరు తాగడం వల్ల రోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా రోడ్ల మీద ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది.**అవగాహన కల్పిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది...** రోగాలపై అవగాహన కల్పిస్తున్నారు. వైద్యాధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారు. వైద్య సిబ్బంది వైద్యశాలల్లో అందుబాటులో ఉంటున్నారు. పునరావాస కేంద్రంతో పాటు రాకాసి తండాలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య పరీక్షలు చేస్తున్నారు. అవసరమున్న రోగులకు మందులు అందిస్తున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. ర్యాలీలు తీస్తున్నారు.**జాగ్రత్తలు తీసుకుంటే చాలు...**వానలు పడుతున్నాయి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటే చాలు. వ్యాధులు రాకుండా ఉంటాయి. పగలు కుట్టే ఎడిస్ దోమ వల్ల డెంగీ వస్తుంది. కలుషితమైన నీటితోనూ జ్వరం ప్రబలుతుంది. ఒక రోజుకు మించి జ్వరం ఉంటే వెంటనే దవాఖానకు రావాలి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి. సొంత వైద్యం వద్దు. వైద్యం అందించేందుకు మేం సిద్ధంగా ఉన్నం. **దోమల్లేకుండా చేస్తున్నం...** కాలనీల్లో తిరుగుతున్నం. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నం. ఇబ్బందుల్లేకుండా చూస్తున్నం. వరద బాగా వచ్చిన ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా చేస్తున్నం. వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నం. ఫాగింగ్‌తో దోమల్లేకుండా చేస్తున్నం.ఈ కార్యక్రమంలో డాక్టర్ అలివేలు,పి హెచ్ ఎన్, నిర్మల జ్యోతి,ఎం ఎల్ హెచ్ పి, నాగవేణి, ఏఎన్ఎం. సీత, సుగుణ, అనిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

**- నాయకన్ గూడెంలో యాకుబ్ కుటుంబానికి పరామర్శ**
**- బుద్ధారంలో బ్రిడ్జి, రోడ్డు మరమ్మత్తుల కోసం ఆర్ అండ్ బి ఎస్ఈకి వినతి**
**- ఖమ్మం రూరల్ లోనూ బాధిత కుటుంబాలకు భరోసా**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ)సెప్టెంబర్3:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరులో మంగళవారం పర్యటించారు. భారీ వర్షాలకు అతలాకుతలమైన గ్రామాలను సందర్శించారు. కూసుమంచిలో నాయకన్ గూడెం, నర్సింహుల గూడెం, పెరిక సింగారం, కూసుమంచి గ్రామాలను, నేలకొండపల్లి మండలంలో బుద్ధారం, కట్టుకాచారం గ్రామాలను, ఖమ్మం రూరల్‌లో జలగంనగర్, కరుణగిరి పరిసరా ప్రాంతాలను సందర్శించారు. వరద బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకన్ గూడెంలో వరదల్లో కొట్టుకుని పోయిన యాకుబ్ కుటంబాన్ని పరామర్శించారు. అతని భార్య ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించాలని అధికారులను కోరారు. నేలకొండపల్లి బుద్ధారంలో వర్షాలకు కొట్టుకుని పోయిన బ్రిడ్జి, రోడ్డు పనులను వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేయించాలని ఫోన్ ద్వారా కోరారు. కట్టుకాచారంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షముప్పుకు గురై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలి

**- రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డికి సిపిఎం బృందం వినతి**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, సెప్టెంబర్3:** తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా వరద ముంపుకు సర్వస్వం కోల్పోయిన తండావాసులు బాధితులు ఆదుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి సిపిఎం తెలంగాణ రైతు సంఘం వినతి తిరుమలాయపాలెం మండలం రాకాసిరాల తండా వర్షాలు కారణంగా వరద బారినపడి తండావాసులు పూర్తిగా సర్వస్వం కోల్పోవడం జరిగింది 20 ఇండ్లు నేలమట్టం కావడం జరిగింది మిగతా ఇండ్లలో ఉన్న మొత్తం ఉప్పు పప్పు బియ్యం బర్రెలు బంగారం డబ్బులు అన్ని కూడా సర్వస్వం కోల్పోయి దారులైన పరిస్థితిలో ఉన్నారు ఈ యొక్క విషయం తెలుసుకున్న సిపిఎం మండల ప్రతినిధి బృందం ఉదయం నుంచి ఇంటింటికి తిరిగి బాధితుల సమస్యలను తెలుసుకొని భరోసాను కల్పించారు ఈ యొక్క సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మెమోరాండం సమర్పించడం జరిగింది యొక్క కార్యక్రమం దేశం నుంచి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తుళ్లూరి నాగేశ్వరరావు బింగి రమేష్ మాట్లాడుతూ ప్రవహించే ఏటి పైన బ్రీడ్జి అడ్డంగా నీరు పోకుండా కట్టిన ఫలితంగా నీరు ఎటు పోకుండా వరద మొత్తం ఊరు పైకి వచ్చి తండావాసులు బతుకుని ఆగం చేశారని ఆ యొక్క బిర్జి ఏటికి అడ్డం కట్టిన ఫలితంగానే ఈరోజు తండావాసులు పూర్తిగా నష్టపోయారని వారన్నారు అట్లాగే వరదలు నష్టపోయిన పంట పొలాలను ఏటికి అడ్డంగా కట్టిన బ్రిడ్జిలను బృందం పరిశీలించారు వారు మాట్లాడుతూ వరద ముంపుకు గురవుతున్న రాకాసిరాల తండాను అక్కడి నుంచి పూర్తిగా షిఫ్ట్ చేసి వేరే చోట ఇండ్లు కట్టించాలని నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవాలని నష్టపోయిన వ్యవసాయ భూములకు అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని మౌలిక సౌకర్యాలు కల్పించాలని పొంగులేటి కోరారు ఈ యొక్క సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తండావాసుల కోరిక మేరకు ఈ యొక్క తండాను వేరే చోటికి తీసుకెళ్లి మీ అందరికీ ఇండ్లు కట్టిస్తానని వేరే చోట స్విఫ్ట్ చేస్తారని హామీ ఇచ్చారు ఏటి పై నిర్మించిన డ్యామును పరిశీలించి దానిపై చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో కొమ్ము శ్రీను తుళ్లూరు నాగేశ్వరావు గుండమల్ల ఉపేందర్ పోట్ల వాసయ్య దాసరి మహేందర్ సహదేవ్ లక్ష్మీనారాయణ పి రామయ్య రాధాకృష్ణ దేశ సైదయ్యలు పాల్గొన్నారు.



# ఆదిత్య 369 కోసం చిరంజీవి ప్రచారం



బాలకృష్ణతో కలిసి ఓ ఫ్యాక్షన్ మూవీ చేయాలని ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే. చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి బాలకృష్ణ 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన ఈవెంట్‌కు చిరు, వెంకటేశ్ సహా పలువురు నటీనటులు, దర్శకులు హాజరై బాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. 'ఇంద్ర', 'సమరసింహారెడ్డి' పాత్రలతో కథ సిద్ధం చేయాలని చిరంజీవి దర్శకులకు పిలుపునిచ్చారు. మరి అది ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో తెలియదు కానీ, ఒకప్పుడు బాలకృష్ణ సినిమా కోసం చిరు ప్రచారం చేశారు. తండ్రి నట వారసత్వం పుణికి పుచ్చుకున్న బాలకృష్ణ తన సినీ కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో అద్భుతమైన పాత్రల్లో నటించారు. అలాంటి చిత్రాల్లో 'ఆదిత్య 369' ఒకటి. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో చిరంజీవి పాల్గొని సందడి చేశారు. 'ఆదిత్య 369' రిలీజ్ అయిన తర్వాత మరింత ప్రచారం కల్పించడానికి, పిల్లలను, ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకర్షించడానికి నిర్మాత దూరదర్శన్‌లో ప్రకటనలు ప్రసారం చేయాలని ప్లాన్ చేశారు. చిరంజీవితో ప్రచారం చేయిస్తే మంచి ఫలితాలు వస్తాయని భావించి ఆయన్ను రిక్వెస్ట్ చేశారట. నిర్మాత అడగ్గానే వెంటనే ఒప్పుకొన్న చిరంజీవి 'ఆదిత్య 369' సినిమా యాడ్స్‌లో నటించారు. ఈ యాడ్స్ దూరదర్శన్‌లో ప్రసారం అయి ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి తోడ్పడ్డాయి. బాలకృష్ణ నటన, ఇళయరాజా సంగీతం, సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వ ప్రతిభ, చిరు ప్రచారం సినిమాకు భారీ విజయాన్ని అందించాయి.

# మహిళలకు ఇది చీకటి కాలం

**- చట్టాలను మార్చాలంటున్న అనన్య పాండే**



ఇది మహిళలకు చీకటి కాలమని బాలీవుడ్ నటి అనన్యపాండే అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. గతంతో పోలిస్తే ఇప్పుడు నటీమణులు వారి సమస్యలను ధైర్యంగా చెప్పగలుగుతున్నారని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతీ విషయం గురించి మహిళలకు అవగాహన ఉండాలి. ప్రస్తుతం చాలా దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఇది మహిళలకు చీకటి కాలం. ఈ దాడులను ఆపడం కోసం ఏం చేయాలో ఆలోచించాలి. మన చుట్టూ ఉండే పరిసరాలను గమనించుకుంటూ ప్రతి వ్యక్తిపైనా అవగాహన కలిగిఉండాలి. నేను ఇలాంటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉంటాను. వాస్తవానికి చట్టాలను మార్చాల్సిన సమయం వచ్చింది. ఇది చాలా అవసరమైన నిర్ణయం. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో అనన్య 'లైగర్' గురించి ప్రస్తావించారు. సినిమాల్లోని సన్నివేశాలపై హీరోయిన్లు ధైర్యంగా వారి అభిప్రాయాన్ని తెలపాలని అనన్య అన్నారు. 'నాకు ఏదైనా స్క్రిప్ట్ చెప్పినప్పుడు అది బాగా లేదనిపిస్తే.. వెంటనే స్పందిస్తాను. 'లైగర్' స్క్రిప్ట్ చదివిన తర్వాత కొన్ని మార్పులు చెప్పాను. మరికొన్ని సన్నివేశాలు మార్చాలని సూచించాను. ఆ చిత్రబృందం నా సలహాలను పాటించింది. ఎంతో ఆనందంగా అనిపించింది. ఇలా అందరూ చెప్పగలగాలి' అని వివరించారు.



# రాజమౌళి స్ఫూర్తితో గోట్ సినిమా నిర్మాణం

గోట్' చిత్రంలో దళపతి విజయ్‌ను కొత్తగా చూపించబోతున్నాం. భారీ తారాగణం ఉన్నా ఏడాదిలో చిత్రీకరణ పూర్తి చేశాం. దీనికి స్ఫూర్తి రాజమౌళి గారే. నేను ఆయనకు పెద్ద అభిమానిని. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని విడుదల చేయడం గౌరవంగా భావిస్తున్నాను' అని దర్శకుడు వెంకట్ ప్రభు చెప్పారు. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా నటుడు ప్రశాంత్ మాట్లాడుతూ 'ఇదొక అద్భుతమైన చిత్రం. ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. ఇంతమంది స్టార్స్‌తో ఒక సినిమా తీయడం మామూలు విషయం కాదు. వెంకట్ ప్రభు చాలా కష్టపడ్డారు. యువన్ మ్యూజిక్ ఈ చిత్రానికి ప్రత్యేకాకర్షణ' అన్నారు. నిర్మాత అర్చనా కల్పాతి మాట్లాడుతూ 'ది గోట్' చిత్రం గొప్ప విజయాన్ని సాధిస్తుదనే నమ్మకం ఉంది. మైత్రీ మూవీ మేకర్స్‌తో కలసి పనిచేయడం ఆనందంగా ఉంది. చాలా ఎక్కువ థియేటర్లలో చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. సినిమాను ఎంజాయ్ చేయండి' అని ప్రేక్షకులను కోరారు. మీనాక్షి చౌదరి మాట్లాడుతూ 'నా కెరీర్ ప్రారంభంలోనే ఈ చిత్రంతో చాలా గొప్ప నటీనటులతో పనిచేసే అవకాశం దక్కింది. విజయ్ గారు చాలా కూల్‌గా ఉంటారు. ఆయనతో పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాను. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి' అన్నారు. విజయ్, వెంకట్ ప్రభుతో కలసి పనిచేసే అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉంది అని లైలా చెప్పారు. చాలా రోజుల తర్వాత నా సినిమా వస్తోంది, మిమ్మల్ని అలరిస్తుంది అని స్నేహ అన్నారు.

# అందాల ఆరబోతలో మాళవిక

మాళవికా మోహనన్ ప్రస్తుతం సౌత్ ఇండియాలో వరుస భారీ సినిమాలతో దూసుకెళుతోంది. 2013లో తన మొదటి సినిమానే దుల్కర్ సల్మాన్ వంటి స్టార్‌తో నటించి వార్తల్లో నిలిచింది. ఆ తర్వాత తమిళంలో రజనీకాంత్ పేట, విజయ్ మాస్టర్, ధనుష్ మారన్ వంటి పెద్ద సినిమాలతో అగ్ర హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల వచ్చిన విక్రమ్ తంగలాన్ సినిమాలో ఆరతిగా నటించి విమర్శకుల ప్రశంసలు సైతం పొందింది. ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్ సినిమాతో తెలుగులోనూ ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇదిలా ఉండగా ఈ ముద్దుగుమ్మ దాదాపు 7 సంవత్సరాల తర్వాత యుధ్ర అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇవ్వబోతోంది. గల్లీబాయ్, గెహరియాన్ వంటి సినిమాలతో దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు సిద్ధార్థ్ చతుర్వేది హీరోగా తెరకెక్కిన యుధ్ర చిత్రంలో మాళవిక మోహనన్ కథానాయికగా నటించింది. సుమారు మూడేండ్ల క్రితం ప్రారంభించిన ఈ చిత్రం ఎట్టకేలకు అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని సెప్టెంబర్20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఇటీవల ఈ మూవీ ట్రైలర్‌ను, సాతియా అంటూ సాగే ఓ రొమాంటిక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మాములుగానే బట్టల విషయంలో చాలా పొదుపును పాటిస్తూ.. అంతకుమించి అనేలా అందాలను ఆరబోసే ఈ సొగసరి ఈ




యుధ్ర మూవీలో ఓ రేంజ్‌లో రెచ్చిపోయింది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ చూస్తే ఈ విషయం ఇట్టే అర్ధమవుతోంది. అంతేకాదు ఇంటిమేట్ సన్నివేశాలలోనూ శృతిమించి నటించింది. ఈక్రమంలో తాజాగా విడుదల చేసిన సాతియా అంటూ సాగే వీడియో సాంగ్‌లో అమ్మడి గ్లామర్, అందాలు, ముద్దు సీన్లు చూసి ఆమె అభిమానులు, సినీ లవర్స్ షాక్ అవుతున్నారు. గతంలో ఏ మూవీలోనూ మాళవికను ఇంత ఘాటుగా చూసిందిలేదని, మరి ఇంతలా రెచ్చి పోయిందేంటని కామెంట్లు చేస్తున్నారు. ఆ క్లిప్పులను సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. మీరు ఇంతవరకు చూడలేదా ఇప్పుడే చూసి ఎంజాయ్ చేయండి మరి.

# జనక అయితే గనక .. నవ్విస్తుందట !

సుహాస్, సంకీర్తన జంటగా నటిస్తున్న 'జనక అయితే గనక' 7న విడుదల కానుంది. సందీర్ రెడ్డి బండ్ల దర్శకత్వంలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మించారు. శిరీష్ సమర్పకుడు. సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ' సుహాస్ ప్రతి సినిమాతో ఒక్కో మెట్టు ఎక్కుతున్నాడు. కొత్త కథలు అందించే ప్రయత్నం చేస్తున్నాడు. 'జనక అయితే గనక' కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. ఆద్యంతం నవ్విస్తుంది' అని చెప్పారు. సుహాస్ మాట్లాడుతూ 'కథ విన్నప్పుడు నవ్వుతూనే ఉన్నా. ఈ సినిమాను ఓవర్సీ?సలో రిలీజ్ చేస్తున్నా' అని చెప్పారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ కథ బాగుందని మెచ్చుకున్నారని దర్శకుడు సందీ?పరెడ్డి చెప్పారు.



# దేవర చుట్టమల్లె పాటకు వందమిలియన్ వ్యూవర్స్

పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు సినిమాల్లో దేవర జూనియర్ ఎన్టీఆర్ టైటిల్‌లో రోల్ పోషిస్తున్నాడు. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ దేవర రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ఇప్పటికే మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా చుట్టమల్లె మెలోడీ ట్రాక్‌ను విడుదల చేశారని తెలిసిందే. తారక్, జాన్వీకపూర్ కెమిస్ట్రీలో వచ్చే ఈ డ్యుయెట్ సాంగ్ సినిమాకే హైలెట్‌గా ఉండబోతుందని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఈ సాంగ్ మ్యూజిక్ లవర్స్ ను ఇంప్రెస్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. చుట్టమల్లె పాట విడుదలైన నెలలోపే (29 రోజులు) యూట్యూబ్‌లో 100 మిలియన్లకుపైగా వ్యూస్‌తో నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్‌లో నిలుస్తుంది. ఈ సాంగ్ నాలుగు వారాలుగా మోస్ట్ ట్రెండింగ్ జాబితాలో కొనసాగుతుండటం విశేషం. తారక్, జాన్వీకపూర్ కాంబోను మూవీ లవర్స్ ఏ స్థాయిలో ఎంజాయ్ చేస్తున్నారో చెప్పేందుకు ఇది ఒక ఉదాహరణ. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను శిల్పా రావు పాడింది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్గ్ ÷న్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

